

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 322 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 19, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# బందు ప్రశాంతం.. బిల్లు సుఖాంతం !

- బీసీ బందుకు సంపూర్ణ మద్దతు లభించింది
- రాష్ట్రమంతా సంపూర్ణంగా బంధు పాటించారు
- అన్ని పార్టీలు పోటీపడి బందులో పాల్గొన్నాయి
- చట్టసభల్లో గెలిచాము న్యాయస్థానాల్లో పోరాడుతున్నాము
- గ్రూప్ 1 పొరపాటులను కప్పిపుచడానికి కుట్రలు జరుగుతున్నాయి
- రాష్ట్రం ఏర్పడ్డాక పెద్ద ఎత్తున జరిగిన బంధు పిలుపు ఇదేనేమో
- పైకి ప్రేమను కనపరుస్తూ లోలోపల ఉద్యమ తీవ్రతను దెబ్బతీస్తున్నారు
- ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న రెట్టించిన విశ్వాసం ఎక్కడా కనబడడం లేదు
- పైకి ప్రేమను కనపరుస్తూ లోలోపల ఉద్యమ తీవ్రతను దెబ్బ కొడుతున్నారు
- ప్రజా హక్కులను కాలరాస్తున్నది ప్రజాస్వామ్య ముసుగేసుకున్న కుట్రదారులే

డాక్టర్ బరిగెల శివ




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల హక్కుల పోరాటం కోసం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన బంధు పిలుపు దిగ్విజయాన్ని సాధించిందని డాక్టర్ బరిగెల శివ గర్వపడ్డారు.బందు పిలుపులో స్వచ్ఛమైన బీసీ నాయకుల కన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రధాన నాయకులు బందులో పాల్గొని విజయవంతం చేయడం చూడముచ్చటగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న డైవర్షన్ పాలిటిక్స్ ను మేధావులు గుర్తించాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా ఇంతటి ఉధృతమైన బంధు కొనసాగడం బీసీల హక్కుల కోసం రాటుదేలిన ఉద్యమ పోరాటం సాగుతుందన్నారు.చట్టసభల్లో ప్రతిపక్ష నాయకులతో సైతం ఒప్పించి మెప్పించి సాధించుకున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ హక్కులను అమలుపరిచే దిశగా కొనసాగుతున్న ప్రక్రియలో మధ్యస్థంగా చొరబడి మార్గదర్శకాలకు అడ్డుపడుతూ కుట్రలు చేసిన వ్యక్తులు ఎవరో తెలంగాణ ప్రభుత్వం బయటపెట్టాలన్నారు.మంత్రులు బీసీ నాయకులు చట్టసభల్లో అమలుపరిచిన రిజర్వేషన్ల హక్కులను పరిరక్షించి ఆయా అమలు పరచబడిన రిజర్వేషన్లకు అనుగుణంగా బీసీ కులాలకు న్యాయం చేయాల్సింది పోయి న్యాయస్థానాలలో వేయబడ్డ కేసుల చుట్టూ తిరుగుతూ బీసీల హక్కులను కాపాడుతున్నామని ప్రకటించుకోవడం ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా

- మిగతా 2లో..




## గ్రూప్ 2కు ఎంపికైన అభ్యర్థులు రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలి

సీఎం రేవంత్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్ల నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అభ్యర్థుల పైన డాలర్ల బలీయమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాల్సిన గురుతరమైన బాధ్యత గ్రూప్-2లో ఎంపికైన అభ్యర్థులందరిపైనా ఉందని, అందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన "ప్రజాపాలనలో కొలువుల పండుగ" కార్యక్రమంలో భాగంగా గ్రూప్ -2 సర్వీసులకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా లాంఛనంగా నియామక పత్రాల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సలహాదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు. దీపావళి

- మిగతా 2లో..

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు
8మంది ప్రయాణికుల దుర్మరణం

వివరాలు 7లో

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

**హైదరాబాద్,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని



అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వా నికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.



2

## వైన్స్ షాపులకు 60వేల దరఖాస్తులు

ఒక్కో షాపునకు సగటున 23 దరఖాస్తులు.. 23న లక్కీ డిప్
ఒక్కో దరఖాస్తుకు 3 లక్షల ఫీజు అప్లికేషన్ ఫీజుగా సర్కారుకు 18 వందల కోట్లు 2,620 మద్యం షాపులకు టెండర్లు

## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు

అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు
హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా
స్పందించిన శ్రీధర్ బాబు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బందు ప్రశాంతం బిల్లు సుఖాంతం

మొదటి పేజీ తరువాయి

ఉందన్నారు.అమలుపరచాల్సిన నాయకులే న్యాయస్థానాల చుట్టూ తిరుగుతుంటే ప్రభుత్వం విలువ ఎటు పోతుందో ఏమైనా అర్థం ఉందా అంటూ నిలదీశారు.గ్రూప్ 1 అవకతవకలపై జరుగుతున్న ఉద్యమం ఉధృతం వైపు దారితీస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా బీసీ ఉద్యమం తెరపైకి రావడం దానితోపాటు ఎస్టీ రిజర్వేషన్లపై కుట్రలు పన్ని ఖమ్మం వేదికగా చిచ్చురేపడం మరోవైపు జూబ్లీహిల్స్ ఎన్నికలు జరుగుతుండగా మహిళా మంత్రిపై కుట్రలు చేస్తుండడం ఇవన్నీ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను దారి మళ్ళిస్తున్నాయని అదే తరుణంలో ప్రభుత్వం కల్పించిన గ్రూప్ 1 ఉద్యోగాల నియామక పత్రాలకు ఎలాంటి అడ్డంకులు కలిగించబడకుండా సజావుగా పని ముగించుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తీవ్రంగా మందలించారు.ఇదంతా జరుగుతుండగా టీజీపీఎస్సీ చైర్మన్ సంవత్సర వారి నివేదిక అంటూ రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలవడం గమనిస్తుంటే ప్రభుత్వం అనుకున్న పనులను చేసుకోవడం కోసం ఉద్యమాలను రేపుతు ప్రజలను ప్రజాస్వామ్య వాదులను మేధావులను తప్పుదారి పట్టిస్తుందని స్పష్టంగా అర్థం అయిపోతుందన్నారు.రాష్ట్ర పరిణామాలను కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చేరవెయాల్సిన బిజెపి నేతలు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని ఏర్పరుస్తామని ప్రకటించి చివరకు అధ్యక్ష పదవిని బీసీ నుండి తొలగించి ఓసీ చేతిలో పెట్టి చేతులు దులుపు వేసుకొని బీసీ బందులో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నేతలు పార్టీ జెండాలు పట్టుకొని తెగ సంబరంగా పాల్గొనడం నిడ్డూరంగా ఉందన్నారు.అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన నాయకులందరూ మంత్రులందరూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బందులో పాల్గొని మద్దతు ప్రకటించామని తెలపడం చూడడానికి వికారంగా ఉందన్నారు.రాష్ట్రమంతా బీసీ ఉద్యమం పేరు మీద బందులు ధర్నాలు నిరసనలు తెలుపుతూ హక్కుల కోసం పోరాటాలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినది మొదలుకొని11 సంవత్సరాల కాలం పాటు ఉద్యమాన్ని నీరుగార్చడమే కాకుండా హక్కుల కోసం ఏమాత్రం పట్టింపుతో కూడిన ఉద్యమాలు ఎక్కడ సాగలేదు అన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీసీ అయినందున బీసీ నాయకులను బలపరచుకోవాలని సాంకేతం ఇవ్వడం కోసం ధర్నాలు సాగిస్తున్నట్లుగా తెలంగాణ వాదులు భావించక తప్పడం లేదన్నారు.అన్ని రాజకీయ పార్టీల మద్దతును కూడా పెట్టుకుని ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చిన బీసీ నేతలు కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదాన్ని అణిచివేస్తూనే బీసీ రిజర్వేషన్లను కాలరాస్తూనే మరోవైపు బీసీ నేతకు టికెట్ కేటాయించి సహకరించాలని తెలియజేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.శనివారం జరిగిన బందు పిలుపులో బీసీ నేతల కన్నా కాంగ్రెస్ బిజెపి నేతలే ఎక్కువ హంగామా సృష్టించడం గమ్మత్తుగా ఉందన్నారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుండగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల హక్కులను అమలు పరచాల్సిన ప్రభుత్వాలు బంధు పిలుపు పేరు మీద సొంత నాయకులను బందులో పాల్గొనేలా సహకరించాలని తెలియజేయడం విచిత్రంగా ఉందన్నారు.ఒక్కసారిగా తెలంగాణలో మారుమోగిన బీసీ బందు ఉద్యమం కేవలం బీసీల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులు మాత్రమే బీసీ ఉద్యమం పక్షాన నిలబడుతూ ఉద్యమం దారి తప్పకుండా జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.పోరాటమంతా హక్కుల కోసమే అంటూ సాధించేంతవరకు పోరాడుదేనంటూ ఎక్కడ చూసినా బందు వాతావరణంతో తెలంగాణ రాష్ట్రాన్ని మారుమోగించారన్నారు.42 శాతాన్ని ఎందుకు ప్రకటించారు అమలు పరచడంలో ఎందుకు ఆగుతున్నారు, ఆలస్యం చేస్తున్నారు అంటూ నిలదీశారు.బీసీల ఐక్యతలో తిరుగులేని ఉద్యమాన్ని తలపెట్టిన నాయకులు ఉద్యమ తీవ్రతతో హక్కుల సాధనకు మాత్రమే కట్టుబడి ఉండాలని పదవుల కోసం ఏమాత్రం కక్కుర్తి పడకూడదని గుర్తుచేశారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే ఇదే మొండి వైఖరి రానున్న కాలంలో కొనసాగలిగితే అన్ని పార్టీలలో ఉన్న బీసీ నేతలు ఐక్యంగా రాజీనామాలు చేసి ఒక్కతాటిపైకి రావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీలో బిజెపి పార్టీలో కొందరు దుష్ట రాజకీయాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డైవర్షన్ పాలిటిక్స్ లో ఇరుక్కోని ఎవరూ బలి కాకూడదని గుర్తు చేశారు.ఒకవైపు ఎన్నికల వేడి మరోవైపు బీసీ రిజర్వేషన్ల లొల్లిలో  పరపతి కోసం ఫోజులు కొడుతున్న కొంతమంది కాంగ్రెస్ బిజెపి నాయకులు లేకపోలేదన్నారు.న్యాయస్థానాలలో ప్రభుత్వాలది హవానడుస్తుందని రెండేళ్లు కావస్తున్న రెట్టించిన విశ్వాసం ప్రభుత్వంలో ఎక్కడా కనిపించడం లేదన్నారు. బీసీలలో రాజకీయ పార్టీల ఏజెంట్లు ఉన్నారు సుమ జాగ్రత్త అంటూ వాళ్ళందర్నీ క్షేత్రస్థాయిలో పసిగట్టి ఉద్యమాన్ని కాపాడుకోవాలని సూచించారు.లక్ష్యాలను సాధించడం అంత సులువు కాదని తెలుసుకున్నప్పటికీ ఒకవైపు బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి వస్తే బీసీ ముఖ్యమంత్రిని నియమిస్తామని ప్రకటిస్తూ ఏకంగా రాష్ట్ర అధ్యక్షుని ఓసికి కట్టబెట్టి చేతులు దులిపేసుకుందన్నారు.బీసీలకు పెద్దపీట వేస్తాం రిజర్వేషన్ల హక్కులు కల్పిస్తాం అని అసెంబ్లీలో తీర్మానించిన కాంగ్రెస్ పార్టీ మధ్యస్థంగా కేసులు వేయించి రిజర్వేషన్లు అమలు కాకముందుకే ఉద్యోగాలను నింపుతూ బీసీల రిజర్వేషన్లను హక్కుల రూపంలో దోచుకుంటున్నారన్నారు.ప్రతిపక్షాలు సైతం సంపూర్ణంగా సహకరించిన ఏకైక బిల్లు బీసీ రిజర్వేషన్లకే దక్కుతుందని గర్వంగా చెప్పారు.రాజకీయమంటే హక్కుల సాధన కోసం ఆరు బయట పోరాటాలు చేయడం మినహా సాధించింది ఏమీ లేదని ప్రభుత్వాల కుట్రలు బయటపెడుతున్నాయన్నారు.సజావుగా సాగాల్సిన బీసీ హక్కుల అమలుపై బీసీ రిజర్వేషన్ల అమలుపై దాడులు చేస్తుంది ఎవరు అంటూ నిలదీశారు.ఎంతో గొప్ప ప్రేమను కనపరుస్తూ సహకరిస్తున్నామని తెలుపుకునే ప్రభుత్వాలు బీసీలపై కేవలం కపటమైన ప్రేమను మాత్రమే చూపిస్తున్నాయన్నారు.రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం అనుకున్న స్థాయిలో బందును విజయవంతం చేయడం ఒక రకంగా విజయం సాధించినప్పటికిని హక్కులు సాధించేవరకు అలసిపోని పోరాటం చేస్తే తప్ప అధికార వర్గాలను పాలకవర్గాలను జయించలేమని గుర్తు చేశారు.బీసీలు మా వాళ్ళు అంటూ బీసీలను హక్కున చేర్చుకుంటామని తెలియజేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ల హక్కులను రిజర్వేషన్ల వాటాలను కల్పిస్తే సరిపోతుందని దానికోసం కాలయాపన చేస్తూ నమ్మబలకడం పచ్చి మోసం లాంటిది అన్నారు.ఇకనైనా కుల రాజకీయాలపై కుట్రలు రేపి హక్కులను కల్పించడంలో ఆలస్యం చేయకండి అంటూ హెచ్చరించారు.

# గ్రూప్ 2కు ఎంపికైన అభ్యర్థులు రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలి






పండుగ శుభవేళ ఉద్యోగ నియామక పత్రాలను అందుకుంటున్న అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి  అభినందనలు తెలియజేశారు. తెలంగాణ బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలని తెలంగాణ రైజింగ్ - 2047 లక్ష్యాలను నిర్దేశించామని ముఖ్యమంత్రి  గుర్తుచేస్తూ, గ్రూప్-2 లో ఎంపికైన వారంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. "మనిషి జీవితంలో జన్మదినం ఎంత ముఖ్యం, ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం అందుకోవడం కూడా అంతే ముఖ్యమైన రోజు. ఈరోజు అందుకోబోయే నియామక పత్రం జీవితంలో ఒక భావోద్వేగం. ఈరోజు నుంచి మీరంతా బాధ్యత కలిగిన అధికారులు. ఎల్లప్పుడు అప్రమత్తంగా వ్యవహరించండి. 4 కోట్ల తెలంగాణ ప్రజల భవిష్యత్తును భద్రంగా కాపాడుకుంటూ ముందుకు సాగాలి. ప్రభుత్వ అధికారులుగా ఉద్యోగంలో చేరడానికి తమ రక్తాన్ని చమటగా మార్చి మిమ్మల్ని భుజాన మోసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. కన్న తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన ఊరిని అభివృద్ధి చేసుకోవడం మీ బాధ్యత. ఈరోజు నుంచి అధికారులుగా మీవద్దకు వచ్చే ఏ పేదవాడిలోనైనా తల్లిదండ్రులను గుర్తు తెచ్చుకుని సేవలు అందించాలి. నిస్సహాయులకు అండగా సహాయం అందించడమే బాధ్యతగా విధులు నిర్వర్తించాలి. ఎవరైనా తల్లిదండ్రులను విస్మరిస్తే వారి జీతం నుంచి 10 శాతం కోత పెట్టి తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేట్టుగా చట్టం చేయబోతున్నాం. ముందుగానే గ్రూప్-2 ఫలితాలు వెల్లడించినట్టయితే ఎంపికైన అభ్యర్థులు తిరిగి గ్రూప్-1 లో కూడా సెలెక్షన్ వస్తే అందులోకి వెళ్లినప్పుడు గ్రూప్-2 ఖాళీల్లో కొందరు అభ్యర్థులు అవకాశాలు కోల్పోతారని భావించి ముందుగా గ్రూప్-1 ఫలితాలు విడుదల చేశారు. అదే క్రమంలో గ్రూప్ -3 ఆ తర్వాత గ్రూప్-4 ఫలితాలను కూడా వెల్లడిస్తారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. అలాగే, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల గణన పూర్తి చేశాం" అని ముఖ్యమంత్రి  అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఉద్బోధించారు.

# కాంగ్రెస్  మోసపూరిత విధానాలు

**బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు**
**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్,అక్టోబర్18(జై భీమ్ న్యూస్)**

:కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు.

# వైన్స్ షాపులకు 60వేల దరఖాస్తులు

**ఒక్కో షాపునకు సగటున 23 దరఖాస్తులు.. 23న లక్కీ డిప్**
**ఒక్కో దరఖాస్తుకు 3 లక్షల ఫీజు అప్లికేషన్ ఫీజుగా సర్కారుకు 18 వందల కోట్లు 2,620 మద్యం షాపులకు టెండర్లు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శనివారం అక్టోబర్ 18 సాయంత్రం 4 గంటల వరకు 60 వేల దరఖాస్తులు వచ్చాయి. లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. నిన్నటి వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. శుక్రవారం (అక్టోబర్ 17) ఒక్క రోజే 25 వేల దరఖాస్తులు వచ్చాయి. శనివారం మరో పది వేల మంది వైన్స్ షాపుల కోసం అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును వసూలు చేసింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి రూ. 3 వేల కోట్ల అప్లికేషన్ ఫీజు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంటు ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ. రెండు లక్షలుగా ఉండటం కూడా కారణమంటున్నారు. ఈ సారి దానిని రూ.3 లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయినప్పటికీ దర ఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం. అక్టోబర్16 వరకు 20 రోజుల్లో సుమారు 25 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శుక్రవారం రాత్రివరకు మరో 25 వేల దరఖాస్తులు రావడంతో మొత్తం దరఖాస్తులు 50వేల వరకు చేరాయి. శనివారం మరో పది వేల దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిసింది. రిజర్వుడ్ దుకాణాలకూ గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టు సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

**మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళ్ల మృతి**

**మంచిర్యాల,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.ఈ వార్త తెలియడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

# దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు

**అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు**
**హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి, అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచు కోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

# నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

**సిఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం**

**అమరావతి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఆదివారం నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

# బీ.సీ బంద్ నేపథ్యంలో వాయిదా వేసిన పరీక్షల షెడ్యూల్ ప్రకటన

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 18న (శనివారం) బి.సి. బంద్ నేపథ్యంలో వాయిదా వేసిన విశ్వవిద్యాలయ పరీక్షల షెడ్యూలును విశ్వవిద్యాలయ పరీక్షా నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల నేడు ప్రకటించారు. దూరవిద్య సి. ఎల్.ఐ.స్సీ. పరీక్షలను అక్టోబర్ 24వ తేదీ (శుక్రవారం) కి, ఎల్.ఎల్.బి (మూడు సంవత్సరాల కోర్సు) మొదటి ఐదవ సెమిస్టర్ పరీక్షలను ఎల్.ఎల్.ఎం (ఐదు సంవత్సరాల కోర్సు) ఐదవ, తొమ్మిదవ సెమిస్టర్ పరీక్షలను అక్టోబర్ 21వ తేదీ (గురువారం) కి, ఎం.టెక్ (రెండవ సెమిస్టర్) పరీక్షను అక్టోబర్ 31వ తేదీ (శుక్రవారం) కి, అదేవిధంగా ఎంఎస్సి. (బయోటెక్నాలజీ కెమిస్ట్రీ) 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ (4 వ సెమిస్టర్) పరీక్షను అక్టోబర్ 25 (శనివారం)కి రీషెడ్యూల్ చేసినట్టు తెలిపారు. పరీక్షా సెంటర్, పరీక్షా సమయాల్లో ఎటువంటి మార్పులు లేవని, విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించాలని ఆచార్య రాజేందర్ కట్ల స్పష్టంచేశారు.

## కలెక్టర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీ.ఎన్.జి.ఓ.స్



జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

హనుమకొండ జిల్లా టీ.ఎన్.జి.ఓ.స్ యూనియన్ అధ్యక్షులు ఉద్యోగ సంఘాల జే.ఎ.సి చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఐ.ఎ.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, రాష్ట్ర సంఘం నేత లక్ష్మీ ప్రసాద్ జిల్లా నేతలు రాజేష్ ఖన్నా, కలకోట్ల భారత్,ప్రణయ్, పృథ్వి,సుధాకర్,నాగరాణి, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో అక్టోబర్ 22న జాబ్ మేళా

**ముఖ్యంగా డీమార్ట్, ఫ్లిప్‌కార్ట్, మెజిమో మీడియా, సంపదా నెక్స్ట్‌జెన్ సంస్థలు పాల్గొననున్నాయి**

**జిల్లా ఉపాధి అధికారి ఎం. ఎల్లయ్య**

హన్మకొండ జై భీమ్ న్యూస్

స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించబడుతోంది. ఈ జాబ్ మేళా అక్టోబర్ 22వ తేదీ (బుధవారం) ఉదయం 10.30 గంటలకు హనుమకొండలోని జిల్లా ఉపాధి కార్యాలయం (ఎంసీసీ వరంగల్) ప్రాంగణంలో జరగనుంది. జిల్లా ఉపాధి అధికారి ఎం. ఎల్లయ్య ప్రకటన ప్రకటన వివరాలు ఈ జాబ్ మేళాలో డీమార్ట్, ఫ్లిప్ కార్ట్, మేజిమో మీడియా, సంపద నెక్స్ట్ జెన్ హైదరాబాద్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. ఈ జాబ్ మేళా ద్వారా మొత్తం 20 ఖాళీలు భర్తీ చేయనున్నారు. డీమార్ట్/ఫ్లిప్‌కార్ట్/మెజిమో మీడియాలో టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎస్.ఎస్.సి నుండి పీజీ వరకు విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వేతనం ?10,000 నుండి ?15,000 వరకు ఉంటుంది. సంపదా నెక్స్ట్‌జెన్ హైదరాబాదు సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎస్.ఎస్.సి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ ఉన్న వారు అర్హులు. వేతనం ?13,000 నుండి ?50,000 వరకు ఇవ్వబడుతుంది. వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉన్న నిరుద్యోగ యువత బయోడేటా, విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్ కార్డు వంటి పత్రాలతో జాబ్ మేళాకు హాజరుకావాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. మరిన్ని వివరాలకు 7893394393 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## వరంగల్ జిల్లాలో అక్టోబర్ 22న అండర్-14, అండర్-17 ఫుట్‌బాల్ పోటీలు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్–14 (బాలురు, బాలికలు) మరియు అండర్–17 (బాలురు, బాలికలు) ఫుట్‌బాల్ పోటీలు అక్టోబర్ 22, 2025 (బుధవారం)న జరగనున్నాయి. ఈ పోటీలు ఫాతిమా నగర్‌లోని సెంట్ గాబ్రియల్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని పిఈటీలు, పీడీలు తమ క్రీడాకారులను ఉదయం 9 గంటలకు సెంట్ గాబ్రియల్ స్కూల్ మైదానానికి తీసుకురావాలని కోరారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు తీసుకురావడం తప్పనిసరి అని తెలిపారు. ఈ పోటీలను జిల్లా స్థాయి క్రీడా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం కన్వీనర్ జి. ప్రేమ్ ప్రసాద్ రావు (మొబైల్ – 9959771176) ను సంప్రదించవచ్చు.

## కడప దర్గా ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

అమరావతి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్): అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ముఖ్యమంత్రిని కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## సమభావన బిజెపి సిద్ధాంతం: మాధవ్

తిరుపతి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్): బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం పరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. లోకాకళ్యాణార్థనీ.. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు నిర్వహిస్తామని చెప్పారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు సంజీవిని, స్వరం కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం, ధన్వంతరి ఆయుర్వేదం రెండూ తెలుసు అని

## హసన్ పర్తి పెద్ద చెరువులో వాకర్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమం

**చెరువు అందంగా మారుస్తున్న వాకర్స్**



హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్

హసన్పర్తి ప్రాంత ప్రజల ప్రాతఃకాల నడక స్థలంగా ప్రసిద్ధిగాంచిన పెద్ద చెరువు పరిసర ప్రాంతం ఇప్పుడు మరింత సుందరంగా, శుభ్రంగా మారుతోంది. పర్యావరణ సంరక్షణ, చెరువు అందచందాల పరిరక్షణలో భాగంగా హసన్పర్తి పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విస్తృత స్థాయి శుభ్రత, అభివృద్ధి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి నాయకత్వం వహించారు. ఉదయం ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమంలో పెద్ద చెరువు కట్ట మొదటి నుండి చివరి మత్తడి వరకు చెరువు కట్టకు ఇరువైపులా పెరిగిన తుమ్మ, పిచ్చి చెట్లను తొలగించడం, చెరువు తీరాన్ని శుభ్రపరచడం వంటి పనులు చేపట్టారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తమ స్వంత ఖర్చులతో యంత్రాలను ఏర్పాటు చేసి, చెరువు కట్టపై ఉన్న అసమానతలను తొలగించి కట్ట పైభాగాన్ని సమతలంగా (చదునుగా) చేయించారు. దీని వలన వాకర్స్ కు సౌకర్యవంతమైన నడక మార్గం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి కోడెల మురళి, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, సహాయ కార్యదర్శి సతీష్ కుమార్, రిపోర్టర్ సంజీవ్ కుమార్, సాయిని రామరాజు, వేల్పుల సంపత్, సదానందం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని చెరువు కట్ట పనులను పర్యవేక్షించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట రమేష్ మాట్లాడుతూ పెద్ద చెరువు హసన్పర్తి ప్రాంతానికి ఊపిరితిత్తుల్లాంటి ప్రదేశం. ప్రతిరోజూ వందల మంది వాకర్స్, జాగర్స్ ఇక్కడకు వస్తున్నారు. చెరువు చుట్టూ ఉన్న చెత్త, తుమ్మ చెట్లు, అసమానతలను తొలగించడం వలన వాకర్స్ కు భద్రతా, సౌకర్యాల వాతావరణం ఏర్పడుతుంది అని తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి మాట్లాడుతూ పరిసరాల అందాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడకుండా ప్రజలు స్వయంగా ముందుకొస్తే ప్రతి ప్రాంతం హరితహారం మాదిరిగా మారుతుంది” అన్నారు. స్థానిక ప్రజలు వాకర్స్ అసోసియేషన్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. వారి కృషి వలన చెరువు పరిసరాలు మళ్లీ పచ్చదనంతో, శుభ్రతతో కళకళలాడుతున్నాయని ప్రశంసించారు.

## క్లౌడ్ సీల్స్ సీఈఓ శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ న్యాయవాది చీర భరత్ కుమార్

**సాంకేతికత ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్న మానవతావాది : భరత్ కుమార్ ప్రశంస**

వరంగల్ జై భీమ్ న్యూస్

సామాజికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, క్లౌడ్ సీల్స్ కంపెనీ సీఈఓ శ్రీనివాసును ప్రముఖ న్యాయవాది, సార్క్ నేషన్స్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చీర భరత్ కుమార్ ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయవాది భరత్ కుమార్ మాట్లాడుతూ ు సమాజంలో నేరాలు, అత్యాచారాలు, దోపిడీలు అరికట్టడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. సీసీ కెమెరాల వ్యవస్థ, డేటా విశ్లేషణ, క్లౌడ్ టెక్నాలజీ ద్వారా నేర పరిశోధన విభాగానికి అమూల్యమైన సేవలందిస్తున్న క్లౌడ్ సీల్స్ కంపెనీ మరియు దాని సీఈఓ శ్రీనివాసు నిజమైన మానవతావాదులు అని అన్నారు. పోలీసులు ఎదుర్కొంటున్న సాంకేతిక సవాళ్లకు శ్రీనివాసు ఆవిష్కరణలు, పరిష్కారాలు గొప్ప తోడ్పాటుగా నిలుస్తున్నాయి. వారి సేవలు రాష్ట్రానికే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉన్నాయి అని ఆయన అభినందించారు. క్లౌడ్ సీల్స్ కంపెనీ దేశ, విదేశాల్లో తమ పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించి సమాజానికి ఉపయోగపడే మరిన్ని పరికరాలు అందించేందుకు కృషి చేస్తోంది. ప్రభుత్వం, మేధావులు, ఇన్వెస్టర్లు శ్రీనివాసుకి చేయూతనిస్తూ ప్రోత్సహించాలి,” అని ఆకాంక్షించారు. అలాగే భరత్ కుమార్ శ్రీనివాసుకి ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ, సమాజ హితానికి వారు చేస్తున్న సాంకేతిక సేవలు అభినందనీయం అని తెలిపారు.



## కక్కిరాలపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం భక్తి ప్రపూర్ణంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన కమిటీ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుని పూర్ణకుంభంతో ఘనంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులతో కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ పబ్బతి సత్యనారాయణతో పాటు ధర్మకర్తలు రావుల బిక్షపతి, నిమ్మని వేణుగోపాల్, కంచర్ల రజిత, కట్టబోయిన కుమారస్వామిలను ఎమ్మెల్యే నాగరాజు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆలయ ఈఓ ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మన సంస్కృతిలో దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సామాజిక ఐక్యతకు ప్రతీకలు. కక్కిరాలపల్లి గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో దేవాలయ నిర్మాణం, కమిటీ ఏర్పాటులో చూపిన ఏకమత్యం ప్రశంసనీయమైనది. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మకర్తలు పారదర్శకత, నిబద్ధత, సేవా దృక్పథంతో భక్తుల సేవలో నిమగ్నమవ్వాలి” అన్నారు. దేవాలయాలు గ్రామ అభివృద్ధికి పునాది రాళ్లుగా నిలుస్తాయి. భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం, ప్రజలు కలిసి పని చేయాలి. కక్కిరాలపల్లి దేవాలయాన్ని ప్రాంతీయ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలి” అని సూచించారు. తదనంతరం ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను పరిశీలించి, అభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు. భక్తులతో, గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఫైండ్ల సంపత్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, రావుల రవి, గద్దర్ సుమన్, మహేందర్, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్, మధు, ఎడ్ల జగన్, కట్కూరి సునీల్ తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో కానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఐజీపీ చంద్రమౌళి రెడ్డి

**అధికార లాంఛనాల మధ్య అంతిమయాత్ర**

నిజామాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్





హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ఈ. ప్రమోద్ అంత్యక్రియలు శనివారం అధికార లాంఛనాల మధ్య టౌన్%-%3 పరిధిలోని న్యూ బ్యాంక్ కాలనీ వద్ద నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మల్టీ జోన్ 1 ఉత్తర తెలంగాణ ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్, అలాగే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ హాజరై, పోలీస్ శాఖ తరఫున వీర సైనికునికి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని, పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. తరువాత ఐజీపీ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, డీసీపీ (ఎ.ఆర్) రామచంద్రరావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్, సీటీసీ, సీసీఎస్ ఏసీపీలు, నగరంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, పోలీస్ వెల్ఫేర్ సంఘం ప్రతినిధులు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలపై సమరంగా
జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యసేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం



### కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ ఆసుపత్రుల సేవల మెరుగుదలపై వైద్యాధికారులతో సమీక్ష

**వరంగల్ జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్వోలతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ గారు, జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి–శిశు సంరక్షణపై నిరంతర మానిటరింగ్ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ సర్వే) నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మాతా–శిశు ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు అవసరం లేని సిజేరియన్ ఆపరేషన్లు చేయకుండా, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలి అని వైద్యులను ఆదేశించారు. ఇందుకోసం తల్లులకు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అలాగే, సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధుల వివరాలను అన్ని ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆన్లైన్‌లో అప్‌డేట్ చేయాలి, చేయనివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ భారత్ ముక్తి మూర్ఛ కార్యక్రమం విజయవంతం చేయడానికి, టీబీ రోగులను గుర్తించి తగిన చికిత్స, పోషకాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. జననం నుండి 16 ఏళ్ల వయసు వరకు పిల్లలకు 100 శాతం ఇమ్యునైజేషన్ అందించాల్సిందిగా ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, ఫైలేరియా, మెదడువాపు వంటి సీజనల్ వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్సలు అందించాలని చెప్పారు. జిల్లాలో నమోదైన కుష్ఠ వ్యాధి కేసులపై తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు, వారి కుటుంబ సభ్యుల స్క్రీనింగ్ నిర్వహించి వ్యాధి వ్యాప్తి చెందకుండా చూడాలని సూచించారు. వైద్యాధికారులు సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి, తగిన ఫలితాలు సాధించాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించే ముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తామని, సిబ్బంది సమయపాలనతో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రం పోలీస్‌స్టేషన్‌ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**కేసముద్రం. జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్, ఐపీఎస్ ఈ రోజు కేసముద్రం సర్కిల్, కేసముద్రం పోలీస్ స్టేషన్ మరియు ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు మరియు ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్ష చేశారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్శనలో డిఎస్పీ తిరుపతి రావు, కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి ప్రజాసంఘం..ఆధ్వర్యంలో బిసి బందు విజయవంతం..!

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
### బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్



**సంగెం: జై భీమ్ న్యూస్**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య అన్నారు.శనివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా సంగెం మండల కేంద్రంలో బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు హోటల్లు జూనియర్ కాలేజీలు ప్రయివేట్ విద్యాసంస్థలు స్కూళ్లు ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు.బీసీ జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నట్లు తెలిపారు.కేవలం సర్పంచ్,ఎంపీటీసీ,వార్డు మెంబర్లకు కూడా ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి నోటీకాడి ముద్దను లాగివేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో బిసి ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి వాసం సురేష్,రాష్ట్ర సెక్రటరీ వీరేశం,మండల నాయకులు మద్దూరి ఈశ్వర్,రాజు, రమేష్,అనిల్,శ్రీకాంత్, మల్లేషం,విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, విలువల అవగాహనకు ఫోక్ డాన్స్ పోటీలు : డీఈఓ వాసంతి

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, ఆరోగ్య చైతన్యం, భావోద్వేగ సమతౌల్యం, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను పెంపొందించడానికి ఫోక్ డాన్స్ పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాధికారి మరియు ఎక్సాఫిషియో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సమగ్ర శిక్షా) శ్రీమతి డి. వాసంతి, ఎం.ఎస్.సి., బి.ఎడ్. తెలిపారు. ఈ పోటీలు 8వ, 9వ తరగతుల ప్రభుత్వ, లోకల్ బాడీ, టీఎస్ఎంఎస్, ఎయిడెడ్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం, జట్టు భావం, సమన్వయం వంటి అంశాలను ప్రోత్సహించడం కూడా ఈ పోటీల ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి జట్టులో 4 నుండి 6 మంది విద్యార్థులు పాల్గొనవచ్చని, ప్రదర్శన వ్యవధి 5%–%6 నిమిషాలు ఉండాలని, స్థానిక భాషలోనే ప్రదర్శనలు చేయాలని ఆమె సూచించారు. సంగీతం ఎంపీ3 లేదా డబ్ల్యూఎవి ఫార్మాట్ లో పెన్ డ్రైవ్‌లో అందించాలన్నారు. ఎంపిక చేసిన థీమ్‌కి అనుగుణంగా వేషధారణ, ప్రాప్స్ వినియోగం ఉండాలని తెలిపారు. ఎస్.సి.ఈ.ఆర్ మార్గదర్శకాలు ప్రకారం ఈ పోటీలు ఆరోగ్యంగా ఎదగడం, భావోద్వేగ సమతౌల్యం, పరస్పర సంబంధాలు, బాధ్యతాయుత పౌరసత్వం, లింగ సమానత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం, శానిటేషన్, వ్యసనాల నివారణ, హెచ్ఐవి అవగాహన, ఇంటర్నెట్, గాడ్జెట్ల సురక్షిత వినియోగం వంటి అంశాలపై జరగనున్నాయి. మండల స్థాయి పోటీలు 24 అక్టోబర్ 2025 లోపు పూర్తి చేయాలని, విజేతల వివరాలు 26 అక్టోబర్ సాయంత్రం 5:00 గంటలలోపు డిఈఓ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పోటీలు 29 అక్టోబర్ 2025 న నిర్వహించబడతాయని, ఒక్కో మండలం నుండి ఒక జట్టును జిల్లా స్థాయికి పంపాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి నామినేషన్లు ఎస్.సి.ఈ.ఆర్.టి సూచనల ప్రకారం తుది దశలో ఎంపిక అవుతాయని వివరించారు. పోటీలలో ప్రదర్శనలను థీమ్ కవరేజ్, వేషధారణ, నృత్య సమన్వయం, జీవన నైపుణ్యాల ప్రతిబింబం, ప్రేక్షకులతో పరస్పర చర్య, జట్టు సమన్వయం వంటి అంశాల ఆధారంగా 100 మార్కులకు మూల్యాంకనం చేస్తారని తెలిపారు. పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం డా. బండారు మన్మోహన్ (క్వాలిటీ కోఆర్డినేటర్, హనుమకొండ జిల్లా) ను సంప్రదించవచ్చని, ఆయన మొబైల్ నంబర్ 9490300703 అని తెలిపారు.

# బీసీలకు చట్టబద్ధమైన 42% రిజర్వేషన్ల అమలుకై పోరాడుదాం

### విద్యాసంస్థల్లో బంద్ విజయవంతం
### హనుమకొండలో విద్యాసంస్థలు పూర్తిగా మూతపడ్డాయి





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బీసీ (బ్యాక్వర్డ్ క్లాసెస్) ప్రజలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్ల అమలు కోసం జరుగుతున్న బీసీ జేఏసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్‌కి హనుమకొండలో గణనీయమైన స్పందన లభించింది. పిడిఎస్‌యూ, డిఎస్ఏ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంద్‌లో భాగంగా మార్క్సాజీ, ఎల్బిహెచ్ఎస్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్, వృత్తి విద్యా కళాశాలలు బంద్ చేయబడ్డాయి. అనంతరం విద్యార్థులతో కలిసి అశోక్ జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, డిఎస్ఏ జిల్లా నాయకుడు ఉప్పుల శివ మాట్లాడుతూ ం కొన్ని నయా క్షత్రియ కులాలకు చెందిన అప్రజాస్వామ్య కులతత్వవాదులు, సామాజిక న్యాయ వ్యతిరేకులు, రెడ్డి జాగృతి నాయకులు బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో ఉద్దేశపూర్వకంగా కోర్టుల్లో అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇదే నాయకులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో కోర్టుల్లో కేసులు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. “50 శాతం సీలింగ్ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వర్తించదా? అని వారు నిలదీశారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి, పార్లమెంటు వేదికగా రిజర్వేషన్ వ్యతిరేకి పార్టీ అయిన బిజెపిని నిలదీయాలని కోరారు. ఈ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే, భవిష్యత్తులో న్యాయపరమైన అడ్డంకులు తొలగుతాయని తెలిపారు. బీసీ సమాజం తమ న్యాయమైన హక్కుల కోసం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల మద్దతుతో ఐక్యంగా రోడ్లపైకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు సంపత్, రాజేష్, అనిల్, అజయ్, విజయ్, అలాగే డిఎస్ఏ నాయకులు సంజయ్, రోహిత్, శ్రీను, గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బిసి బంద్

### ఇంటి సమస్యకు తోడు ఆరోగ్య సమస్యలు
### బలగం మొగులయ్యకు కెటిఆర్ హామీ

**హైదరాబాద్,అక్టోబర్18(జై భీమ్ న్యూస్):**

ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# దీపావళి బాంబులు సీజ్ చేసిన మంగపేట ఎస్సై సూరి



**మంగపేట, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురంలో అనుమతి లేకుండా నిలువచేసిన దీపావళి బాంబులను ఈరోజు సీజ్ చేసినట్టు మంగపేట ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు కమలాపురం కు చెందిన తాటిపల్లి రాజేందర్ అనే వ్యక్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా జనవాసాల మధ్య తన ఇంటిలో అక్రమంగా సుమారు 1.89.265 రూపాయల దీపావళి బాంబులు నిల్వ చేశాడు. ఈరోజు కమలాపురంలో పోలీస్ తనిఖీలలో ఈ బాంబులు లభించాయి దీంతో తాటిపల్లి రాజేందర్ అక్రమంగా నిల్వచేసిన బాంబులను స్వాధీనం చేసుకుని రాజేందర్ పై కేసు నమోదు చేసినట్లు మంగపేట ఎస్సై టివిఆర్ సూరి ప్రకటనలో తెలియజేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ గుండు సుధారాణి 58 వ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి కాలనీ, శ్రీనగర్ కాలనీ, శ్రీ లక్ష్మి నగర్ కాలనీ రాఘవేంద్ర నగర్ ఫేస్ లో లలో రూ.1.65 కోట్లతో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. నియోజవర్గ పరిధిలో అత్యవసర ప్రాంతాల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఒకే రోజు డివిజన్ లో సుమారు 1.65 కోట్లతో పనులకు శంకుస్థాపన చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్ లో పనులను అడిగిన వెంటనే పరిష్కరించిన సందర్భంగా ఎమ్మెల్యే ని కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించిన తమ కృతజ్ఞత భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు తెలంగాణ జాగృతి మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహణ

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు బంద్ ఫర్ జస్టిస్ పేరుతో చేపట్టే బిసి బంద్ కు తెలంగాణ జాగృతి హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రత్యేక్షంగా పాల్గొని బిసి లకు రావలిసిన 42% రిజర్వేషన్లు న్యాయబద్దంగా, చట్టపబద్దంగా రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన వాటా కల్పించాలని కోరుతూ హన్మకొండ లోని అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి, అంబేద్కర్ చౌరస్తా దాకా ర్యాలీగా వచ్చి అంబేద్కర్ కి వినతి పత్రం సమర్పించి తెలపడం జరిగింది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ అధికారంలో ఉండి బీసీల రిజర్వేషన్ల కొరకు చట్టాలు చేసి బీసీలకు రావాల్సిన వాటా ఇవ్వవలసిన బాధ్యత ఈ రెండు ప్రభుత్వాలది అయినప్పటికీ ఈరోజు జరిగిన బీసీల బందుకు మద్దతు ఇవ్వడం అనేది హాస్యపదంగా ఉంది. తెలంగాణ బీసీ ప్రజలు సోయితో ఆలోచించవలసిన అవసరం ఈ సందర్భంగా ఎంతైనా ఉంది కాబట్టి మన పార్టీలేవో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అని డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు మంజుల రావు, అనురామ్, మహీధర్, నాగరాజు, స్వాతి, శ్రీధర్, రత్నాకర్, పవన్, అభిరామ్,రిషి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ ని వెంటనే తొలగించాలి!



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఎం.ఈ.డి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా నిర్లక్ష్యంగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ ని వెంటనే ఆ పదవి నుంచి బహిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎం.ఈ.డి విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరం వసతిరి గృహం కోసం సెప్టెంబర్ 18న,18 మంది విద్యార్థులు తగ్గిన రుసుమును చెల్లించి తమ మెస్ కార్డును రెన్యువల్ చేసుకున్న ఇప్పటివరకు వారికి వసతి గృహం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది ఎందుకిలా చేస్తున్నారని అడగగా మీకు ఇక్కడ విద్యను బోధించడమే ఎక్కువ పైగా మీకు వసతిగృహమా అని హేళనగా మాట్లాడుతూ అదే విధంగా మీకు ఇవ్వడం కుదరదు మీకు దిక్కున చోట చెప్పుకోండి అని పైన ఉన్నటువంటి అధికారులు అందరూ కూడా నా సామాజిక వర్గానికి చెందిన వారే, ఇట్టి విషయాన్ని మీరు ఎవరితో చర్చించిన ఈ యూనివర్సిటీలో మీ మనుగడ ఎలా కొనసాగుతుందో చూస్తానని బెదిరింపు చర్యలకు పాల్పడడం జరిగింది, ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా గాని అతనిపై చర్యలు తీసుకోకపోవడమే ఈరోజు ఇలా ప్రవర్తించడానికి కారణమని, ఎన్నిసార్లు డైరెక్టర్పై ఫిర్యాదులు చేసినా కూడా అతను వాలంటీరుగా సర్వీస్ చేస్తున్నాడు అతను పదవి నుంచి తప్పుకుంటే నియమించడానికి ఎవరూ లేరని చెప్పడం కారణంగా దానిని అదునుగా తీసుకొని ఇష్టానుసారంగా హాస్టల్స్ డైరెక్టర్ ప్రవర్తిస్తున్నారని యూనివర్సిటీ ఏ.బీ.వీ.పీ అధ్యక్షులు ఉబటి హరికృష్ణ ఆరోపించారు, అలాగే ఇలా దురుసుగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్పి. రాజకుమార్ పైన తగిన చర్యలు తీసుకొని ఎం.ఈ.డి విద్యార్థులకు న్యాయం చేయాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ డైరెక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్ ని వెంటనే తొలగించాలి! అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఎం.ఈ.డి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా నిర్లక్ష్యంగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ ని వెంటనే ఆ పదవి నుంచి బహిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎం.ఈ.డి విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరం వసతిరి గృహం కోసం సెప్టెంబర్ 18 న,18 మంది విద్యార్థులు తగ్గిన రుసుమును చెల్లించి తమ మెస్ కార్డును రెన్యువల్ చేసుకున్న ఇప్పటివరకు వారికి వసతి గృహం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది ఎందుకిలా చేస్తున్నారని అడగగా మీకు ఇక్కడ విద్యను బోధించడమే ఎక్కువ పైగా మీకు వసతిగృహమా అని హేళనగా మాట్లాడుతూ అదే విధంగా మీకు ఇవ్వడం కుదరదు మీకు దిక్కున చోట చెప్పుకోండి అని పైన ఉన్నటువంటి అధికారులు అందరూ కూడా నా సామాజిక వర్గానికి చెందిన వారే, ఇట్టి విషయాన్ని మీరు ఎవరితో చర్చించిన ఈ యూనివర్సిటీలో మీ మనుగడ ఎలా కొనసాగుతుందో చూస్తానని బెదిరింపు చర్యలకు పాల్పడడం జరిగింది, ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా గాని అతనిపై చర్యలు తీసుకోకపోవడమే ఈరోజు ఇలా ప్రవర్తించడానికి కారణమని, ఎన్నిసార్లు డైరెక్టర్ పై ఫిర్యాదులు చేసినా కూడా అతను వాలంటీరుగా సర్వీస్ చేస్తున్నాడు అతను పదవి నుంచి తప్పుకుంటే నియమించడానికి ఎవరూ లేరని చెప్పడం కారణంగా దానిని అదునుగా తీసుకొని ఇష్టానుసారంగా హాస్టల్స్ డైరెక్టర్ ప్రవర్తిస్తున్నారని యూనివర్సిటీ ఏ.బీ.వీ.పీ అధ్యక్షులు ఉబటి హరికృష్ణ ఆరోపించారు, అలాగే ఇలా దురుసుగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్పి. రాజ్ కుమార్ పైన తగిన చర్యలు తీసుకొని ఎం.ఈ.డి విద్యార్థులకు న్యాయం చేయాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ.బీ.వీ.పీ నాయకులు ఫణి ఎం.ఈ.డి విద్యార్థులు పాల్గొన్నారు ఏ.బీ.వీ.పీ నాయకులు ఫణి ఎం.ఈ.డి విద్యార్థులు పాల్గొన్నారు.

# బీ.సీ అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది





**42% బీ.సీ లకు రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుంది..**
**బీ.సీ లను తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు బీజేపీ ప్రభుత్వం ఉపయోగిస్తుంది..**
**బంద్ ఫర్ జస్టిస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని,మేయర్..**

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఎం.ఈ.డి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా నిర్లక్ష్యంగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ ని వెంటనే ఆ పదవి నుంచి బహిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎం.ఈ.డి విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరం వసతిరి గృహం కోసం సెప్టెంబర్ 18న,18 మంది విద్యార్థులు తగ్గిన రుసుమును చెల్లించి తమ మెస్ కార్డును రెన్యువల్ చేసుకున్న ఇప్పటివరకు వారికి వసతి గృహం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది ఎందుకిలా చేస్తున్నారని అడగగా మీకు ఇక్కడ విద్యను బోధించడమే ఎక్కువ పైగా మీకు వసతిగృహమా అని హేళనగా మాట్లాడుతూ అదే విధంగా మీకు ఇవ్వడం కుదరదు మీకు దిక్కున చోట చెప్పుకోండి అని పైన ఉన్నటువంటి అధికారులు అందరూ కూడా నా సామాజిక వర్గానికి చెందిన వారే, ఇట్టి విషయాన్ని మీరు ఎవరితో చర్చించిన ఈ యూనివర్సిటీలో మీ మనుగడ ఎలా కొనసాగుతుందో చూస్తానని బెదిరింపు చర్యలకు పాల్పడడం జరిగింది, ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా గాని అతనిపై చర్యలు తీసుకోకపోవడమే ఈరోజు ఇలా ప్రవర్తించడానికి కారణమని, ఎన్నిసార్లు డైరెక్టర్పై ఫిర్యాదులు చేసినా కూడా అతను వాలంటీరుగా సర్వీస్ చేస్తున్నాడు అతను పదవి నుంచి తప్పుకుంటే నియమించడానికి ఎవరూ లేరని చెప్పడం కారణంగా దానిని అదునుగా తీసుకొని ఇష్టానుసారంగా హాస్టల్స్ డైరెక్టర్ ప్రవర్తిస్తున్నారని యూనివర్సిటీ ఏ.బీ.వీ.పీ అధ్యక్షులు ఉబటి హరికృష్ణ ఆరోపించారు, అలాగే ఇలా దురుసుగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్పి. రాజకుమార్ పైన తగిన చర్యలు తీసుకొని ఎం.ఈ.డి విద్యార్థులకు న్యాయం చేయాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ డైరెక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్ ని వెంటనే తొలగించాలి! అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఎం.ఈ.డి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా నిర్లక్ష్యంగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ ని వెంటనే ఆ పదవి నుంచి బహిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎం.ఈ.డి విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరం వసతిరి గృహం కోసం సెప్టెంబర్ 18 న,18 మంది విద్యార్థులు తగ్గిన రుసుమును చెల్లించి తమ మెస్ కార్డును రెన్యువల్ చేసుకున్న ఇప్పటివరకు వారికి వసతి గృహం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది ఎందుకిలా చేస్తున్నారని అడగగా మీకు ఇక్కడ విద్యను బోధించడమే ఎక్కువ పైగా మీకు వసతిగృహమా అని హేళనగా మాట్లాడుతూ అదే విధంగా మీకు ఇవ్వడం కుదరదు మీకు దిక్కున చోట చెప్పుకోండి అని పైన ఉన్నటువంటి అధికారులు అందరూ కూడా నా సామాజిక వర్గానికి చెందిన వారే, ఇట్టి విషయాన్ని మీరు ఎవరితో చర్చించిన ఈ యూనివర్సిటీలో మీ మనుగడ ఎలా కొనసాగుతుందో చూస్తానని బెదిరింపు చర్యలకు పాల్పడడం జరిగింది, ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా గాని అతనిపై చర్యలు తీసుకోకపోవడమే ఈరోజు ఇలా ప్రవర్తించడానికి కారణమని, ఎన్నిసార్లు డైరెక్టర్ పై ఫిర్యాదులు చేసినా కూడా అతను వాలంటీరుగా సర్వీస్ చేస్తున్నాడు అతను పదవి నుంచి తప్పుకుంటే నియమించడానికి ఎవరూ లేరని చెప్పడం కారణంగా దానిని అదునుగా తీసుకొని ఇష్టానుసారంగా హాస్టల్స్ డైరెక్టర్ ప్రవర్తిస్తున్నారని యూనివర్సిటీ ఏ.బీ.వీ.పీ అధ్యక్షులు ఉబటి హరికృష్ణ ఆరోపించారు, అలాగే ఇలా దురుసుగా ప్రవర్తించినటువంటి హాస్టల్స్ డైరెక్టర్ ఎల్పి. రాజ్ కుమార్ పైన తగిన చర్యలు తీసుకొని ఎం.ఈ.డి విద్యార్థులకు న్యాయం చేయాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ.బీ.వీ.పీ నాయకులు ఫణి ఎం.ఈ.డి విద్యార్థులు పాల్గొన్నారు ఏ.బీ.వీ.పీ నాయకులు ఫణి ఎం.ఈ.డి విద్యార్థులు పాల్గొన్నారు.



# బంద్‌లో పాల్గొనని బిఆర్ఎస్, బిజెపి ముఖ్య నేతలు

**హైదరాబాద్,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ అంతటా బంద్ కొనసాగింది. అయితే తాము వ్యతిరేకం కాదని చెబుతూ వస్తున్న పార్టీల చీఫ్ లు మాత్రం ఆందోళనల్లో పత్తా లేకుండా పోయారు. ఆర్ కృష్ణయ్య స్వయంగా అన్ని పార్టీల చీఫ్ లను కలిసి బంద్ కు మద్దతు కోరారు. అందరూ పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బంద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొనలేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి కూడా ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్యాంకు బండ్ పై బైఠాయించారు. హరీశ్ రావు, కేటీఆర్ వెలమ సామాజిక వర్గం, అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు బ్రాహ్మణ సామాజిక వర్గం.. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఓసీ కావడంతోనే ఈ ఆందోళనల్లో పాల్గొనలేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# చేనేత, హస్తకళ మేళా ప్రదర్శన, అమ్మకాలు




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ఈరోజు హనుమకొండ ఆర్.ఈ. సి పెట్రోల్ బంక్ పక్కన తారా గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సతీమణి నీలిమ చేతుల మీదగా చేనేత హస్తకళ మేళ ప్రదర్శన అమ్మకాలు ప్రారంభమయ్యాయి. తొలుత నీలిమ రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. దేవుని పటాలకు పూజ చేసి కొబ్బరికాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం షాపింగ్ చేస్తూ అన్ని స్టాల్స్ ను సందర్శిస్తూ, చీరలను కొనుగోలు చేశారు. చేనేత, కార్మికులను, హస్తకళ కళాకారులను ప్రోత్సహించడానికి ప్రజలంతా ఈ ప్రదర్శన చాల నుండి దుస్తులు, వస్తువులు కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. నిర్వాహకులు శ్రీ న్యూ కళాంజలి, యజమాని పవన్ కుమార్ మోడీ మాట్లాడుతూ చేనేత వస్త్రములు, పోచంపల్లి, మంగళగిరి, వెంకటగిరి చీరల సారీస్ డ్రెస్, మెటీరియల్స్ లేడీస్ ఐటమ్స్, ఉప్పాడ, నారాయణపేట, గద్వాల్, ధర్మవరం, తెలంగాణ మధవరం, పట్టు సారీస్, బెంగాలీ కాటన్ శారీస్ టాప్స్,టవల్స్,లుంగీలు, డోర్ మాట్స్ కార్పెట్స్, దుప్పట్లు, జయపూర్ బెడ్స్, మీరట్ బెడ్ షీట్స్, ఖాది వస్త్రములు, దివాన్ సెట్స్, కాటన్స్ సోఫా కవర్స్ మొదలైన వస్తువులు మా వద్ద లభించునని తెలిపారు. హస్తకళ వస్తువులు, కొండపల్లి ఏటికొప్పాక చిక్కబొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యములు, సారంగాపూర్ వుడెన్ వేర్, బ్లాక్ మెటల్, వైట్ మెటల్ ,వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, వెండి ఇత్తడి పూజ వస్తువులు, జ్యూట్ బ్యాగులు, లెదర్ బ్యాగులు, మైసూర్ అగర్బత్తిలు, మేజిక్ బొమ్మలు, మొదలైన వస్తువులు లభించునని, కళాకారులచే నేరుగా అమ్మబడును అని తెలిపారు. అదే విధంగా, మా వద్ద పాత పట్టు జరి చీరలు కొనబడునని తెలిపారు. ఈ ప్రదర్శన 18 తేదీ నుండి 11 నవంబర్ వరకు కొనసాగుతుందని నగర ప్రజలు తక్కువ ధరకు లభించే చేనేత, హస్త కళ అమ్మకాలను సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, కౌటిల్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, మైముదా, స్థానిక కాలనీ ప్రెసిడెంట్, మహిళలు, స్టాల్స్ నిర్వాహకులు, కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

**సరిహద్దు గ్రామాల్లో వరదబాధితులకు పరామర్శ**
**వారిని ఆదుకుంటామని మంత్రి హామీ**

**చండీఘడ్,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్ లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయుల య్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మశ్రాలా, నబీ నగర్, బరై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే 'ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు

ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు. ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోడీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోడీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

**అప్పుడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం**
**బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్**

**హైదరాబాద్,అక్టోబర్18(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.



# మానసిక దివ్యాంగులకు ఉచిత సైకియాట్రిక్ సేవలు




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ హన్మకొండ ఆధ్వర్యంలో మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఉచిత సైకియాట్రిక్ సేవలు ప్రారంభించ బడింది, దీనికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా జడ్జి హనరబుల్ డాక్టర్ కె. పట్టాభి రామా రావు గౌరవ అతిధులుగా అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, డీ. ఎల్.ఎస్.ఎ సెక్రటరీ క్షమాదేష్ పాండే, విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి డాక్టర్. పట్టాభి రామారావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగు లకు అందరిలాగానే ప్రతి హక్కు వీరికి ఉంటుందని అన్నారు వీరి ఆరోగ్య రీత్యా ,సైకియాట్రిక్ సేవలు అవసరం అవి అది జిల్లా లోని ప్రతి దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు ఉచితముగా అందించా లని హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారం తో ఏర్పాటు చేసామని ఈ సేవలు వినియోగించుకోవాలని అన్నారు, దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాలని, న్యాయ పరమైన సేవలు ఏమున్నా ఉచితంగా తాము చేస్తామని అన్నారు, జిల్లా ఆరోగ్యధికారి అప్పయ్య, డి. డబ్ల్యూ.ఓ జయంతి,సి.డబ్ల్యూ. సి సుధాకర్,ఎఫ్.ఎం. ఎం.శ్రీకాంత్, డీ.సీ.పి.యూ ప్రవీణ్, ఆశ్రమం నిర్వహకులు బండ రామలీల, పద్మ, , సదానందం, కళ్యాణ్, ప్రహసిత్ ,డాక్టర్లు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్తీమద్యం సూత్రధారులను వదిలేది లేదు

**మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన మంత్రి కొల్లు**

అమరావతి,అక్టోబర్18(జై భీమ్ న్యూస్): కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి పోదని, కఠిన చర్యలు తప్పవని కూడా అన్నారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

## జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

**ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి**
**పార్టీ నేతలకు బాబు హితబోధ**

**అమరావతి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులు చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సూచనలు చేశారు.

## బిసి బిల్లు కోసం త్వరలో మోడీని కలుస్తాం: పిసిసి చీఫ్

**హైదరాబాద్,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు.

# ఎపి ఉద్యోగులకు శుభవార్త

**పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం**
**ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు**
**గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ**

**అమరావతి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఎ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ది లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్సెపెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.



## బిసి బంద్ సందర్భంగా ఉద్రిక్తత

**నల్లగొండలో కార్ల షోరూమ్‌పై దాడి**

**నల్లగొండ,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

బీసీ 42శాతం రిజర్వేషన్లకోసం బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ ప్రశాంతంగా సాగింది.శనివారం అన్ని జిల్లాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ క్రమంలో నల్గొండ జిల్లాలో బీసీ జేఏసీ బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని చర్లపల్లి పవన్ మోటార్స్ కార్ల షోరూంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. బంద్ చేయకుండా షోరూం ఓపెన్ చేసారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు షోరూం అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నల్గొండ డీఎస్పీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్? సిటీలో కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్? లో పాల్గొన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బీసీ సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం కోసం బీసీల సంఘాల బంద్ పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్?పాటించారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యారు. ఎంజీబీఎస్, కంటోన్మెంట్, ఫికెట్ లలో బస్సులు డిపోలలోనే ఉండిపోయాయి. మరోవైపు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందగా బీసీ బంద్? పాటించారు. దీంతో పండక్కి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంద్ ప్రభావం తో ఉప్పల్ మెట్రో రైలు ప్రయాణాన్ని ఎంచుకున్నారుప్రయాణికులు.

## స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

**గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ్ర ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్‌పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్‌పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

**అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు**
**8మంది ప్రయాణికుల దుర్మరణం**

**ముంబై,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో తీసుకెళ్తున్న వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఎనిమంది దుర్మరణం చెందారు. తొలుత ఆరుగురు చనిపోగా..ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ఈ ప్రమాదంలో 28 మంది గాయపడ్డారు. వీరి కూడా 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మహారాష్ట్రలోని నందూర్బార్ జిల్లాలోని చాంద్శైలి ప్రాంతం(అఠజీనిటబజీత్గి÷తి ఉఠజీబి ంఞఞతిటıనిబి) సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. శనివారం ప్రయాణికులను తీసుకువెళ్తున్న వాహనం చాంద్శైలి ఘాట్ లో ప్రాంతంలో అదుపుతప్పి లోయలో పడింది. మూలమలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బాధితులంతా స్థానికంగా ఉండే ఓ పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలోనే మరికాసేపట్లో ఇళ్లకు చేరుకుంటాము అనుకునే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన 8 మంది మృతి చెందడటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇలా నిత్యం కొందరు డ్రైవర్ల నిర్లక్ష్యానికి, ఇతర కారణాలతో ఎంతో మంది అమాయకులు బలవుతున్నారు. వాహనాలు, వాటిని నడిపే డ్రైవర్ల విషయంలో ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.ం

## ధనత్రయోదశి సందడి లేని బెజవాడ

**విజయవాడ,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

నగరంలో ధన త్రయోదశి పెద్దగా కనిపించ లేదు. బంగారం దుకాణాల దగ్గర రద్దీ కనిపించలేదు. గత ఏడాదితో పోలిస్తే 80 శాతానికి పైగా గోల్డ్ ధరలు పెరిగాయి. గత ఏడాది ధన త్రయోదశి సమయానికి 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర 7200 రూపాయలు ఉండగా, ఈ ఏడాది గ్రాము ధర 13,200 రూపాయలకు చేరుకుంది. రెట్టింపు ధరలకు బంగారం రేట్లు పెరగటంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపడం లేదు. ఇక, ధన త్రయోదశి సెంటిమెంట్ కారణంగా గత ఏడాదితో పోలిస్తే కేవలం సగానికి పైగా తగ్గించి బంగారం కొనుగోలు చేశామంటున్నారు గోల్డ్ ప్రియులు. బంగారం షాపుల్లో 50 శాతానికి పైగా బంగారం అమ్మకాలు తగ్గిపోయాయి. రోజు రోజుకు పెరుగుతున్న బంగారం ధరలతో వేచి చూసే ధోరణిలో పసిడి ప్రియులు ఉన్నారు. దీంతో ఈసారి గోల్డ్ కొనుగోలు తగ్గిపోవడంతో వ్యాపారులు సైతం కొంతమేర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంతో ఉపరిత ఆవర్తనం

**అల్పపీడనం ఏర్పడే అవకాశం ..భారీ వర్షాలకు ఛాన్స్**

**అమరావతి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది.దీని ప్రభావంతో బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## ఆందోల్ టపాకాయల దుకాణంలో మంటలు

**అగ్నికి ఆహుతి అయిన కోటి రూపాయల సరుకు**

**సంగారెడ్డి,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సంగుపేట గ్రామ శివారులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కటకం వేణుగోపాల్ అండ్ సన్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ టపాసుల దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టపాసుల ప్యాకింగ్ పేపర్ల వ్యర్థాల్లో ప్రమాదవశాత్తు నిప్పురవ్వ పడి మంటలు చెలరేగాయి. గోదాం ఆవరణలో ఏర్పాటు చేసిన హోల్‌సేల్ అండ్ రిటైల్ దుకాణాలకు మంటలు వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పాటు దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఎవరికీ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.కోటి విలువైన టపాసులు కాలిపోయాయని ఫైర్ సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేశారు. శనివారం జరిగిన ఈ ప్రమాదంలో ఫైర్ వర్క్స్ గోడౌన్ పూర్తిగా కాలి ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో లక్షల్లో ఆస్థి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడ్డారు స్థానికులు. గోడౌన్ పరిసరాలలో దట్టమైన పొగ కమ్మేసింది. దీపావళి వేళ ప్రమాదం జరగడంతో యజమాని కుటుంబంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ లోని పాతబస్తీలోని ఓ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో లక్షల్లో నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. పాతబస్తీ చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోక్ క్లాక్ టవర్ సమీపంలో ఉన్న ఓ ఆప్టికల్ అండ్ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో షాపులోని లక్షలు విలువజేసే వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. ఈ ఘటనపై ్ర ÷ర్ సిబ్బందికి సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

## కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య

**నిండుగర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ**

**కుమురం భీం ఆసిఫాబాద్,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. దహేగాం మండలంలో ఈ దారుణం చోటు చేసుకుంది. గెర్రే గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో ఎదురింట్లో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతోపాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేని సమయం చూసి.. రాణిని దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్టీ యువతిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో ఈ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో గ్రామం ఉలిక్కిపడింది. పోలీసులు ఘటనా సథలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## బందరు ప్రజలు మోసం చేస్తున్న మంత్రి

**కొల్లు రవీంద్ర తీరుపై మండిపడ్డ పేర్ని నాని**

**మచిలీపట్నం,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

మచిలీపట్నం ప్రజలతో మంత్రి కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నాడని వైసీపీ నేత పేర్నినాని అన్నారు. కొల్లు రవీంద్ర స్వార్ధం కోసం జనంతో ఆటలాడుతున్నారు.. 13వ తేదీన మున్సిపల్ అధికారులతో ఒక నోటీస్ ఇప్పించారు.. జూలైలోనే మున్సిపల్ అధికారులతో కొల్లు రవీంద్ర ఓ ప్లాన్ ను రెడీ చేసుకున్నారు.. బెల్లపుకోట్ల సందును నేను మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే విస్తరణ చేశా.. 2014లో మంత్రిగా ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన రాలేదు.. రోడ్డు విస్తరణపై పేపర్లో వచ్చే వరకూ ఎవరికీ తెలియదు.. హడావిడిగా పేపర్ ప్రకటనపై మచిలీపట్నం ప్రజల్లో ఆందోళన మొదలైంది.. రూ. 10 కోట్లతో మిల్లు, 20 కోట్లతో కమర్షియల్ కాంప్లెక్స్, 5 కోట్లతో గెస్ట్ హౌస్ కడుతున్నాడు.. కొల్లు రవీంద్ర చేపట్టే ఒక్క నిర్మాణానికీ ప్లాన్లు లేవు.. చిన్నచిన్న వారిపై ప్రతాపం చూపించే మున్సిపల్ కమిషనర్ కు కొల్లు రవీంద్ర నిర్మాణాలు కనిపించలేదా అని మాజీ మంత్రి పేర్నినాని ప్రశ్నించారు. ఇక, ప్లాన్లు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే ముడా కళు ్ల మూసుకుందా అని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్నినాని ప్రశ్నించారు. మంత్రి కొల్లు రవీంద్ర అండ చూసుకుని మున్సిపల్ కమిషనర్ రెచ్చిపోతున్నాడు.. సామాన్యులు ఇల్లు కట్టుకుంటుంటే మున్సిపల్ సిబ్బంది వాలిపోతున్నారు అని ఆరోపించారు. స్థానిక టీడీపీ ఇంఛార్జ్ లకు కమిషన్ ఇస్తేనే అనుమతులు ఇస్తున్నారు.. నువ్వు మీ ఇంఛార్జిలకు ఎంత కమిషన్ ఇచ్చావ్ కొల్లు రవీంద్ర.. బడ్డీ కొట్లు కూలగొట్టించి నీ ఇంఛార్జీలకు కమిషన్లు ఇప్పించి మళ్లీ అక్కడే షాపులు పెట్టించావ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లు రవీంద్ర కడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ కు కనీసం ఎ÷-లాన్ లేదు.. తన కాంప్లెక్స్ ఎ÷-లాన్ కోసం రోడ్డును విస్తరణ చేయిస్తున్నాడు.. చంద్రబాబు, లోకేష్ ఆశ్చర్యపోయే స్థాయిలో కొల్లు రవీంద్ర ఆస్తులు పోగేశాడు అని పేర్నినాని ఆరోపించారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ చేస్తాం

**సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం**
**కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి**

**పాట్నా,అక్టోబర్ 18(జై భీమ్ న్యూస్):**

జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

## స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

**అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్**



తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.

## ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా


ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్ధంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.





# సరదాగా సాగే ప్రేమకథ

**కిరణ్ అబ్బవరం..కె ర్యాంప్**

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్. ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురళీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.



## కావాలనే ఐటమ్ సాంగ్ చేశా

**నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత**

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## జోరు కొనసాగిస్తోన్న రష్మిక

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో రష్మిక జోరు కనిపిస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బాక్సాఫీస్ బరిలో మెరుపులు మెరిపించిన ఈ నాయిక.. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలు ఖాతాలో వేసుకుంది. ఇప్పుడామె రెండు వారాల వ్యవధిలోనే వరుసగా రెండు సినిమాలతో సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె.. ఆయుష్మాన్ ఖురానా జంటగా ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'థామా'. 'ముంజ్యా', 'స్త్రీ 2' విజయాల తర్వాత మడాక్ హారర్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త సినిమా కావడం.. ఇందులో రష్మిక బేతాళ ప్రపంచానికి సుందరిగా కనిపించనుండటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి ఈ చిత్రంతో ఆమె మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే ఈ నెల 21వరకు వేచి చూడక తప్పదు. ఈ సినిమా విడుదలైన మరో రెండు వారాలకే 'ది గర్ల్‌ఫ్రెండ్'గా మరో విభిన్నమైన చిత్రంతో సినీప్రియుల్ని పలకరించనుంది రష్మిక. ఇది ఆమెకి తొలి నాయికా ప్రాధాన్య సినిమా. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. దీక్షిత్ శెట్టి హీరో. భావోద్వేగాలతో నిండిన ఆహ్లాదకరమైన ప్రేమకథతో రూపొందిన ఈ చిత్రం నవంబరు 7న విడుదల కానుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో లవ్ ట్రాక్÷-ను ఎక్కించిన రష్మటిక సినిమాల్లో జోరు కొనసాగిస్తోంది.

